

యాదాద్రి పవర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి,పక్కన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనరసింహ, తుమ్మల నాగేశ్వర్‌రావు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, నాయకులు

# అభివృద్ధి పనులను ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి

నార్కట్‌పల్లి/మిర్యాలగూడ/నల్లగొండ, డిసెంబర్ 7 : నార్కట్‌పల్లి మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్టును శనివారం సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కతో కలిసి ప్రారంభించారు. అంతకు ముందు హెలిప్యాడ్ వద్ద సీఎం రేవంత్‌రెడ్డికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రాజెక్టు పైలాన్ వద్ద వేద పండితులతో పూజా కార్యక్రమాల మధ్య సీఎం ప్రాజెక్టును ప్రారంభించారు. కుడి కాల్వ వద్ద కొబ్బరికాయలు కొట్టారు. ప్రాజెక్టు పైకి వెళ్లి నీటిలో పూలు చల్లి హారతి ఇచ్చారు.

**యాదాద్రి యూనిట్-2 ప్రారంభం**

దామరచర్ల మండలంలో నిర్మిస్తున్న యాదాద్రి పవర్‌ప్లాంట్ ప్రాజెక్టులోని యూనిట్-2ను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. విద్యుత్ ప్లాంట్‌ను జాతికి అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. సాయంత్రం 3.15 గంటలకు రావాల్సిన సీఎం 4.07 గంటలకు ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా పవర్‌ప్లాంట్‌కు చేరుకున్నారు. 4.20 గంటలకు ప్రత్యేక కాన్వాయ్‌లో పైలాన్‌కు చేరుకొని దానిని ఆవిష్కరించి, యూనిట్-2 ద్వారా విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించారు. అనంతరం 800 మెగావాట్ల విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేశారు. అనంతరం 5 గంటలకు నల్లగొండకు బయల్దేరి వెళ్లారు. అనంతరం ఎస్ఎల్‌బీసీలో నిర్మించిన మెడికల్ కళాశాల భవనాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనరసింహ, తుమ్మల నాగేశ్వర్‌రావు, ఎంపీలు కుందూరు రఘువీర్‌రెడ్డి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జయవీర్‌రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, వేముల వీరేశం, మందుల సామేలు, బాలూనాయక్, టీఎస్‌పీడీసీఎల్ డైరెక్టర్ కర్నాటి వరుణ్‌రెడ్డి, సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, సీఈ సమ్మయ్య, డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పాల్గొన్నారు.

**శిలా ఫలకంపై తీన్మార్ పేరు గాయబ్**

ఉమ్మడి నల్లగొండ జిల్లాల్లో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల శిలాఫలకాల్లో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పేరు పెట్టడం లేదు. తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్న అభివృద్ధి పథకాల శిలాఫలకాల్లోనూ తీన్మార్ పేరు కనిపించలేదు. ఆయనకు ఆహ్వానం కూడా లేకపోవటంతో సభకు రాలేదనే విమర్శలు వస్తున్నాయి.

# బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

## సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో బలవంతంగా అదుపులోకి

నల్లగొండ డిసెంబర్ 7: సీఎం రేవంత్‌రెడ్డి నల్లగొండ పర్యటన సందర్భంగా జిల్లాకు చెందిన పలువురు బీఆర్ఎస్, బీజేపీ, సీపీఎం నాయకులను పోలీసులు శనివారం ముందస్తుగా అరెస్ట్ చేశారు. శుక్రవారం అర్ధరాత్రి నుంచి వారి ఇండ్లకు వెళ్లి బలవంతంగా స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వం తామే నిర్మించినట్లు చెప్పుకుంటూ వాటిని ప్రారంభించడం సిగ్గుచేటన్నారు. యాదాద్రి పవర్ ప్లాంట్, నల్లగొండ మెడికల్ కళాశాల, బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్మించిన విషయం ప్రజలందరికీ తెలుసన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో నిర్బంధాలు, అక్రమ అరెస్టులే తప్ప అభివృద్ధి లేదన్నారు.

మాడ్గులపల్లి : పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నిమ్మల నవీన్‌రెడ్డి, మాజీ సర్పంచులు వాంకుడోతు సుధాకర్, అఫ్జల్, నాయకుడు రాజు ఉన్నారు.

నకిరేకల్ : పట్టణంలోని బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో నకిరేకల్ మాజీ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, పార్టీ పట్టణాధ్యక్షుడు ఎల్లపురెడ్డి సైదిరెడ్డి, మాజీ ఎంపీటీసీలు గుర్రం గణేశ్, రాచకొండ వెంకన్న, కౌన్సిలర్ పల్లె విజయ్, దైద పరమేశం ఉన్నారు.

కట్టంగూర్ : బీఆర్ఎస్ మండల నాయకులను పోలీసులు మందుస్తుగా అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో మాజీ ఉప సర్పంచ్ అంతటి శ్రీను, నాయకులు మేకల రమేశ్, నగేశ్, చౌగోని జనార్దన్, రెడ్డిపల్లి మనోహర్, అంజయ్య ఉన్నారు.

కేతేపల్లి : మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో పార్టీ మండలాధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీ బి.శ్రీనివాస్‌యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు కె.ప్రదీప్‌రెడ్డి, చల్లా కృష్ణారెడ్డి, నాయకులు కె.శ్రవణ్‌కుమార్, జాల వెంకట్‌రెడ్డి, టి.వెంకన్నగౌడ్ ఉన్నారు.

చిట్యాల : మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, బీఆర్ఎస్ నాయకులు కోనేటి ఎల్లయ్య, ఆగు అశోక్, ఇరిగదిన్ల గణేశ్, ఉండ్రాతి కృష్ణ, ఉప్పలపల్లి నగేశ్‌ను పోలీసులు అరెస్టు చేశారు.

నార్కట్‌పల్లి : మండలానికి చెందిన బీఆర్ఎస్, సీపీఎం నాయకులను పోలీసులు శనివారం తెల్లవారుజామునుంచే అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. వారి ఇండ్లలోకి చొరబడి బలవంతంగా స్టేషన్‌కు తీసుకొచ్చారు. అరెస్టు అయిన వారిలో సీపీఎం మండల కార్యదర్శి చింతపల్లి బయ్యన్న, బీఆర్ఎస్ నాయకులు కట్టంగూరు సత్తయ్యగౌడ్, కర్నాటి ఉపేందర్, పుల్లెంల వెంకన్న, భరత్, కొమ్ము గిరి, నర్సింహులు ఉన్నారు.

నిడమనూరు : శనివారం తెల్లవారు జామున బీఆర్ఎస్ నాయకులు అన్నెబోయిన కొండల్, బొమ్ము శివకుమార్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. సాయంత్రం సొంత పూచీ కత్తుపై విడిచి పెట్టారు.

త్రిపురారం : బీఆర్ఎస్, బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో జంగిలి శ్రీనివాస్, నగిరి శ్రీనివాస్, అనుముల శ్యాంసుందర్‌రెడ్డి, బైరం కృష్ణ ఉన్నారు.

చండూరు : మండల బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముదస్తుగా అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శిరంశెట్టి శ్రీధర్‌బాబు, పార్టీ మండల ఉపాధ్యక్షుడు కురుపాటి సుదర్శన్, మాజీ మండలాధ్యక్షుడు పెద్దగోని వెంకన్నగౌడ్, నాయకులు ఇరిగి గురునాథం, కట్కూరి సత్తయ్య, జంగ య్య, వర్నాల అంబేద్కర్, లింగస్వామి ఉన్నారు.

చందంపేట : గిరిజన సర్పంచుల ఫోరం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు జర్పుల లోక్యానాయక్, మా జీ ఎంపీటీసీ సునీతాబాలవర్ధరాజు, నాయకులు గోవర్ధన్, శివ, శ్రీను, గోపాల్, బలరాం, రాంకోటి, మోత్యానాయక్, డాక్యను పోలీసులు అరెస్ట్ చేశారు.



నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు



మాజీ ఎమ్మెల్యే కంచర్ల ఇంటి వద్ద పహారా



కట్టంగూర్ పోలీసులు అరెస్ట్ చేసిన నాయకులు



నార్కట్‌పల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్న నాయకులు



చండూరు పోలీసులు అరెస్ట్ చేసిన బీఆర్ఎస్ నాయకులు



చిట్యాల పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు



చందంపేట పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు



కనగల్ పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు



కేటీఆర్‌తో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, మాజీ ఎంపీపీ నరేందర్‌రెడ్డి

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసిన నాయకులు

నార్కట్‌పల్లి, డిసెంబర్ 7 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, మాజీ ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి శనివారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు కేటాయించి త్వరగా పూర్తి చేయించిన కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోశ్‌కుమార్‌ను వారు కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.



సంతోష్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే లింగయ్య

## మాజీ ఎంపీ సంతోశ్‌కు చిరుమర్తి శుభాకాంక్షలు

కట్టంగూర్, డిసెంబర్ 7 : మాజీ రాజ్యసభ్య సభ్యుడు జోగినపల్లి సంతోశ్‌కుమార్‌ను శనివారం మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హైదరాబాద్‌లో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ పరిస్థితితో పాటు ప్రస్తుత ప్రభుత్వ పనితీరు, ప్రజల్లో ఉన్న వ్యతిరేకత వంటి వివరాలను సంతోశ్‌కుమార్ అడిగి తెలుసుకున్నట్లు చిరుమర్తి విలేకరులకు తెలిపారు.

# పోలీసుల ఆంక్షాలతో ప్రయాణికుల అవస్థలు

నల్లగొండ రూరల్, డిసెంబర్ 7: నల్లగొండ పట్టణ శివారులోని ఎస్ఎల్‌బీసీ వద్ద మెడికల్ కళాశాలను శనివారం సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించిన నేపథ్యంలో పోలీసులు పట్టణంలో, శివారు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. అడుగడుగునా బారికేడ్లు పెట్టి వాహనాలను అడ్డుకున్నారు. ఎస్ఎల్‌బీసీలోని మెడికల్ కళాశాల సమీపంలో నివాసం ఉన్న వారిని సైతం ఇండ్లకు వెళ్లకుండా అడ్డుకోవడంతో వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.



ఎస్ఎల్‌బీసీ వద్ద ట్రాఫిక్‌ను నిలిపివేసిన పోలీసులు

IN THE HIGH COURT OF JUDICATURE OF TELANGANA AT HYDERABAD
Crl Appeal No.591 OF 2024
Between:
Lenkala Vanamma ... Appellant
AND
Eesam Anil Kumar & another ...Respondents
To,
Eesam Anil Kumar, S/o. Maraiah, Aged 41 years, Occ: R & B Employee, O/o.Sub-Divisional Office, R & B, Devarakonda Town & Mandal, Nalgonda Dist.
R/o.H.No.10-3, Marriguda Village, Nalgonda Town, Mandal & District-508245
... Respondent No.1
Please take notice that above named Appellant has filed the above Criminal Appeal in Hon'ble High Court of Telangana at Hyderabad against you as aggrieved by the Judgment dated 08.04.2024 in C.C. No.1783 of 2019 on the file of Principal Judicial Magistrate of First Class, Nalgonda and the same is posted on 20.12.2024 for your appearance. You have to appear either in person or through Advocate on the above said date.
"BY ORDER OF THE COURT"
E.SREENIVAS RAO,
Advocate
Flat No.401, Karthik Residency, Nallakunta, Hyderabad,
Mobile: 9810227941

## స్నేహితుడికి ఆర్థిక సాయం

మునుగోడు, డిసెంబర్7 : మండలంలోని కోతులారం గ్రామానికి చెందిన మంగ లింగమ్మ బ్రెయిన్ స్ట్రోక్‌తో కోమాలోకి వెళ్లింది. ఆమె చికిత్స కోసం కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయాని తెలుసుకున్న మిత్రులు, గ్రామ ఉద్యోగు సంఘం ఆధ్వర్యంలో శనివారం రూ.50 వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు డాక్టర్ కందుల జగదీశ్వర్, సభ్యులు జాజుల అనిత, శ్రీనువాస్‌గౌడ్ ఉన్నారు.

Union Bank of India యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మహబూబ్‌నగర్ రీజియన్
బంగారు ఆభరణముల వేలము ప్రకటన
ఈ క్రింద చూపబడిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శాఖలోని ఖాతాదారులు, తమ బంగారు వస్తువుల హామీపై వ్యవసాయేతర అవసరాలకై పొందిన అప్పులు తిరిగి చెల్లించమని అనేక డిమాండ్ నోటీసులు ఇచ్చిననూ అప్పులు తిరిగి చెల్లించని కారణముగా బ్యాంక్ నిబంధనల ప్రకారం తేది: 22-12-2024, సాయంత్రం 4.00 గం॥లకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఈ క్రింది శాఖలో బహిరంగ వేలము వేయబడును.
ఈ క్రింద సూచించిన వివరములు తేది: 07-12-2024 నాటి వరకు అందుబాటులో ఉన్నవి. తేది: 08-12-2024 తరువాత చోటుచేసుకొనే మార్పులను వేలము రోజు పరిగణనలోకి తీసుకోబడదు.
బంగారు ఆభరణముల వేలం వేయు వివరములు

| క్ర.సం. | రుణగ్రస్తుని పేరు | ఖాతా నెం. | మొత్తం బరువు గ్రా॥లో |
|---|---|---|---|
| దేవరకొండ బ్రాంచ్, నల్గొండ జిల్లా | | | |
| 1 | బొమ్ము తిరుపతయ్య | 011316540009554 | 102.20 గ్రాములు |
| 2 | పిల్లి ఈదయ్య | 011330100183832 | 52.00 గ్రాములు |
| 3 | కె. లక్ష్మి | 011330100241136 | 27.00 గ్రాములు |
| 4 | రమావత్ మోత్యా | 011316540003285 | 17.50 గ్రాములు |
| 5 | నేనావత్ బలరామ్ | 011330100241668 | 9.00 గ్రాములు |
| శివన్నగూడ బ్రాంచ్, నల్గొండ జిల్లా | | | |
| 1 | లెంకలపల్లి స్వామి | 439506540008001 | 8.50 గ్రాములు |
| మిర్యాలగూడ బ్రాంచ్ - I, నల్గొండ జిల్లా | | | |
| 1 | నంద్యాల నాగలక్ష్మి | 566906540011494 | 14.50 గ్రాములు |
| 2 | దూబాస్ వెంకటేశ్వర్లు | 566906540022178 | 17.5 గ్రాములు |
| 3 | దాన్వత్ సక్కు | 566906540006597 | 3.5 గ్రాములు |
| కొండమల్లెపల్లి బ్రాంచ్, నల్గొండ జిల్లా | | | |
| 1 | నేనావత్ రమేష్‌నాయక్ | 214116540008861 | 27.00 గ్రాములు |
| 2 | నేనావత్ రమేష్‌నాయక్ | 214116540011552 | 21.00 గ్రాములు |
| 3 | పెరికి బొర్రయ్య | 214130100177105 | 22.00 గ్రాములు |

షరతులు :- (1) ఖాతాదారులలో ఎవరైనా బ్యాంకు వారి నోటీసులు ఏ కారణము చేతనైనా అందని యెడల నోటీసు తిరిగి వచ్చిన యెడల వారికి కూడా ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. 2) ఖాతాదారులు ఎవరైనా మరణించియుండిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. 3) తాకట్టుదారులు ఇదే చివరి నోటీసుగా భావించి, బకాయి చెల్లించగలరు. తదుపరి ఆక్షేపణలు అంగీకరించబడవు. 4) వేలంనందు పాల్గొనదలచినవారు PAN కాపీతో EMD క్రింద రూ.10,000/- తేది: 22-12-2024, ఉ॥ 10:00 గం.ల నుండి 04:00 గం॥లోపు పైన తెల్పిన శాఖలో చెల్లించి వేలంలో పాల్గొనగలరు. 5) హెచ్చు పాటదారులు మొత్తం పాట సొమ్మును అదే రోజు చెల్లించి వస్తువులను పొందవలెను. 6) ఎటువంటి కారణము లేకుండా వేలం రద్దుగాని, వాయిదా వేయుటకు బ్యాంకు శాఖ వారికి అధికారము కలదు. 7) వివరాలకు శాఖాధిపతిని బ్యాంకు పనివేళలలో సంప్రదించండి.
తేది:07-12-2024 సం/- యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★Looking for 1-4 yrs. Sales and Marketing Experience profiles in Paints Industry. Working across AP & TS. VG Paintings Industry. Cantact: 9494998833.
NT-326903_All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 నల్లగొండ : 9182777635 దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 సూర్యాపేట : 9182777630 భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 కోదాడ : 9182777630 చౌటుప్పల్ : 9182777638

## జన సమీకరణకు పాట్లు

మర్రిగూడ, డిసెంబర్7 : నల్లగొండలో నిర్వహించిన సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభకు జనాన్ని తరలించేందుకు నాయకులు, గ్రామస్థాయి అధికారులు ముప్పు తిప్పలు పడ్డారు. ఊరూరా డప్పు చాటింపు వేయించినా ప్రజల నుంచి పెద్దగా స్పందన రాలేదు. మండలంలో 20కి పైగా బస్సుల్లో 2 వేల మందిని తరలించాలని నిర్ణయించగా సగం కూడా వెళ్లలేదని తెలిసింది.

చండూరు : సీఎం నల్లగొండ పర్యటన నేపథ్యంలో చండూరు మండలంలోని ఐదు ప్రైవేట్ పాఠశాలలకు సెలవు ప్రకటించారు. ఆయా స్కూళ్లతో పాటు ఆర్టీసీకి చెందిన 54 బస్సులను ఏర్పాటు చేశారు. ఒక్కో గ్రామ పంచాయతీకి రెండు చొప్పున కేటాయించారు. ఇందులో వీవోఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, అంగన్‌వాడీ టీచర్లు, మహిళా సంఘాల సభ్యులు అందరూ కలిసి ఒక్కొక్కరు కొంత మందిని సభకు జనాన్ని తీసుకు రావాలని టార్గెట్ విధించారు. అయినా గ్రామానికి 15 మంది కూడా వెళ్లలేదు. దాంతో బస్సులన్నీ ఖాళీగానే వెళ్లినట్లు సమాచారం.



చండూరు : జనాలులేక సగం ఖాళీగా ఉన్న ఆర్టీసీ బస్సు

# రోడ్ల విస్తరణకు రూ.440కోట్లు

నల్లగొండ, డిసెంబర్ 7: జిల్లాలో రోడ్ల విస్తరణ కోసం రూ.440కోట్లు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో సంబంధిత శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నిధులు విడుదల చేశారు. యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నుంచి నార్కట్‌పల్లి -అద్దంకి-మేదర్‌మెట్ల వరకు నాలుగు లేన్ల సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.236కోట్లు విడుదల చేస్తూ రోడ్లు భవనాల శాఖ శనివారం జీఓ నంబర్-926ను జారీ చేసింది. దాంతో పాటు నల్లగొండ పట్టణంలోని లతీఫ్‌సాబ్ గుట్ట పైకి ఘాట్ రోడ్డు నిర్మాణంతో పాటు బ్రహ్మంగారి మఠం నుంచి శివాలయం వరకు రోడ్డు నిర్మాణానికి రూ.140కోట్లు, తిప్పర్తి మండలంలోని అనిశెట్టి దుప్పలపల్లి నుంచి ఖాజీరామారం మీదుగా చందనపల్లి-పజ్జూర్ వరకు రోడ్డు విస్తరణకు రూ. 20కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. సాగర్ పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి కనగల్ వయా తిమ్మన్నగూడెం రోడ్డు విస్తరణకు రూ.14కోట్లు, చర్లపల్లి నుంచి పిట్టంపల్లి వరకు రోడ్డు విస్తరణకు రూ.16కోట్లు, నార్కట్‌పల్లి నుంచి మాండ్ర రహదారి విస్తరణకు రూ.14 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## బీఆర్ఏఓయూ వీసీకి ధర్మానాయక్ శుభాకాంక్షలు

రామగిరి, డిసెంబర్ 7: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వీసీగా నియామకమైన ప్రొఫెసర్ ఘంటా చక్రపాణిని శనివారం వర్సిటీలో వర్సిటీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బానోతు ధర్మానాయక్ కలిశారు. వీసీకి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో సత్కరించారు. ఆయన వెంట వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



వీసీ చక్రపాణిని అభినందిస్తున్న ధర్మానాయక్

## బకల్‌వాడీ పాఠశాలలో కంప్యూటర్‌ల్యాబ్ ప్రారంభం

మిర్యాలగూడ, డిసెంబర్ 10: పట్టణంలోని బకల్‌వాడీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చీమలకొండ సురేశ్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను శనివారం ప్రారంభించారు. మిర్యాలగూడకు చెందిన వనమాల దుర్గాప్రసాద్, వికాస్ నేతృత్వంలో లక్ష్మీ, సైదిరెడ్డి, సురేందర్, రమేశ్, సాంబయ్య, శ్రీను, మమత కలిసి సుమారు రూ.4లక్షలతో 9 కంప్యూటర్లను, టీవీని ఏర్పాటు చేయగా వ్యాపారవేత్త రంగా రంజిత్, మాధవి ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఎ.కరుణాకర్‌రెడ్డి దాతలను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో రాజు, శ్రీనివాస్‌రెడ్డి, పద్మావతి, రాంబాయి, మక్లా, దాశివ, నెహ్రూ, శ్రీను, సునీత, దయాకర్‌రెడ్డి, శ్రీనివాస్, పీడీ సైదులు, యాదగిరిరెడ్డి పాల్గొన్నారు.



కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న దాతలు

## సీఎం రేవంత్‌రెడ్డికి సీపీఎం నాయకుల వినతి

రామగిరి/మిర్యాలగూడ, డిసెంబర్ 7: నల్లగొండ పట్టణానికి ఔటర్ రింగ్‌రోడ్డు, మాస్టర్ ప్లాన్‌ను ఆమోదించి సమగ్ర అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ సీపీఎం నాయకులు శనివారం నల్లగొండ జిల్లాకు వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డికి వినతి పత్రం అందించారు. గతంలో లాటరీ ద్వారా ఎంపిక చేసిన 542 మందికి డబుల్ బెడ్రూం ఇండ్లు పంపిణీ చేయాలని, కాలనీలో తాగు నీరు, మౌలిక వసతులు కల్పించాలని కోరారు. నల్లగొండలో పూలు, పండ్ల మార్కెట్ ఏర్పాటు చేయాలని, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలకు స్థలం కేటాయించాలని, లతీఫ్ సాబ్ గుట్టపైకి రోడ్డు వేయాలని, పానగల్‌ను పర్యాటక కేంద్రంగా మార్చాలని, జిల్లా కేంద్ర ఆసుపత్రిలో పడకల సంఖ్య పెంచాలని, నల్లగొండలోని పవర్‌లూమ్ కార్మికులకు సిరిసిల్ల పథకాన్ని వర్తింపజేయాలని విన్నవించారు. వినతి పత్రం అందించిన వారిలో సీపీఎం రాష్ట్ర నాయకుడు జూలకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, నాయకులు సయ్యద్ హాషం, సత్తయ్య, సలీం ఉన్నారు.

## బీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని వినతి

మిర్యాలగూడ, డిసెంబర్ 7: జనాభాలో సగానికి పైగా ఉన్న వెనుకబడిన తరగతుల కోసం కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ కోరారు. శనివారం ఢిల్లీలో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌ను కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. 2025 జనవరిలో జరిగే జగణనలో బీసీ కులగణన చేయాలని కోరారు. ఆయన వెంట శ్రీనివాస్ ఉన్నారు.

## బెల్లం, పట్టిక పట్టివేత

కొండమల్లేపల్లి, డిసెంబర్ 7 : మండంలోని కేశ్యతండా, మేగ్లతండాలో శనివారం ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. దాడుల్లో 14 లీటర్ల సారాయి, 252 కిలోల బెల్లం, 40 కిలోల పటికను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ నరసింహసాగర్, కృష్ణ, వేణుగోపాల్, రాములు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి : శ్రీనివాస్‌గౌడ్

చందంపేట(దేవరకొండ), డిసెంబర్ 7 : ఆశ్రమ పాఠశాల, హాస్టళ్లల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ అధికారులను కోరారు. శనివారం దేవరకొండ పట్టణంలోని డీఎన్‌టీ హాస్టల్‌ను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. కార్యక్రమంలో నాయకులు భాస్కరాచారి, కృష్ణమాచారి, వార్డెన్ పరంజ్యోతి పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి

**టీఎస్ పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఫణికుమార్**

మిర్యాలగూడ, డిసెంబర్ 7: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి టీఎస్ పీఆర్‌టీయూ కృషి చేస్తున్నదని మాజీ ఎమ్మెల్సీ బట్టాపురం మోహన్‌రెడ్డి, సంఘం జిల్లా అధ్యక్షుడు ఫణికుమార్ అన్నారు. శనివారం పీఆర్‌టీయూ మిర్యాలగూడ డివిజన్ సమావేశాన్ని పట్టణంలోని అభ్యాస్ పాఠశాలలో సంఘం పట్టణాధ్యక్షుడు మునగాల రాంరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, బదిలీలు, ఫిట్‌మెంట్ ఇప్పించడంలో సంఘం కీలకపాత్ర పోషించిందన్నారు. కార్యక్రమంలో ఎంఈఓలు బాలాజీ నాయక్, లక్ష్మణ్‌నాయక్, రవినాయక్, నాయకులు నరసింహానాయక్, గోపి, కాశయ్య, సుదర్శన్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, శ్రీనివాస్, గోవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడి పాల్గొన్నారు.

## సమగ్రశిక్ష ఉద్యోగుల దీక్షలు

శాలిగౌరారం, డిసెంబర్ 7 : సమగ్రశిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు చేపట్టి రిలే నిరాహార దీక్షలు శనివారం కొనసాగాయి. సంఘం జిల్లా అధ్యక్షుడు మొలుగూరి కృష్ణ, చంద్రశేఖర్, నాగయ్య, రేణుక, పరమేశ్, శేఖర్, పాల్గొన్నారు.

కట్టంగూర్ : స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం వద్ద నిరసన దీక్షలు చేపట్టారు. టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ అధ్యక్షుడు మురళయ్య, మండల అధ్యక్షుడు పుట్ట రాములు సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో ఐతగోని సైదులు, నగేశ్, రామలింగం, లక్ష్మణ్, విజయ, సుధ, యాదమ్మ, శిరీష,ఆదిలక్ష్మి, విలసిత, స్వప్న, అవ్విని, మాధవి, సంతోషి పాల్గొన్నారు.

త్రిపురారం : మండల కేంద్రంలో చేపట్టిన దీక్షల్లో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి శివశంకర్, జనరల్ సెక్రటర్ సైదులు, ఉద్యోగులు విజయలక్ష్మి, రాములు, బాలయ్య, నాగలీల, రాము, సంపత్, అలివేలు, సలీం, జానిపాష పాల్గొన్నారు.

చండూరు : ఉద్యోగుల దీక్షలకు పీఆర్‌టీయూ మండలాధ్యక్షుడు ఎడ్ల భిక్షం,ప్రధాన కార్యదర్శి మాదగోని వెంకటేశ్వర్లు, అసోసియేట్ అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, రాష్ట్ర బాధ్యులు యాదయ్య, జిల్లా బాధ్యులు నర్సింహారావు, టీపీయూఎఫ్ మండల అధ్యక్షుడు దోటి కిషన్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి బాలస్వామి, బావాండ్ల వీరేశం మద్దతు తెలిపారు.

కొండమల్లేపల్లి : ఎమ్మార్సీ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. సంఘాల నాయకులు శ్రీనివాస్‌యాదవ్, అంజయ్య, సంజీవకుమార్ మద్దతు తెలిపారు. కేజీబీవీ టీచర్లు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# నర్సింహారెడ్డికి మండలి చైర్మన్ పరామర్శ

చిట్యాల, డిసెంబర్ 7 : శాసన మండలి చైర్మన్ వ్యక్తిగత కార్యదర్శి, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి మాతృమూర్తి లక్ష్మమ్మ (90) శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లో మృతి చెందారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి, సీపీఎం నాయకులు చెరుపల్లి సీతారాములు, నంద్యాల నర్సింహారెడ్డి, ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, యాదాద్రి భువనగిరి, మేడ్చెల్ అదనపు కలెక్టర్లు విజయేందర్‌రెడ్డి, వీరారెడ్డితోపాటు పలువురు నాయకులు శనివారం చిట్యాలలోని ఆయన స్వగృహానికి వెళ్లి లక్ష్మమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శిం



నర్సింహారెడ్డిని పరామర్శిస్తున్న గుత్తా సుఖందర్‌రెడ్డి

# టీఎన్‌జీఓ జిల్లా సర్వసభ్య సమావేశం

నందికొండ, డిసెంబర్ 6 : నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోని జయశంకర్ భవనంలో టీఎన్‌జీఓ సర్వ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. యూనియన్ నాగార్జునసాగర్ అధ్యక్షుడు జానపాటి రాములు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విజయకృష్ణ, జిల్లా అధ్యక్షుడు నాగిళ్ల మురళి, ప్రధాన కార్యదర్శి జయ శేఖర్‌రెడ్డి పాల్గొని యూనియన్ బలోపేతానికి, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చేపట్టాల్సిన కార్యాచరణను వివరించారు. అనంతరం నాగార్జునసాగర్ యూనియన్ సభ్యులను ఎన్నుకున్నారు. జిల్లా నాయకులను శాలువాలతో సన్మానించారు. సమావేశంలో నాయకులు దశరథ, వెంకటయ్య, దుర్గయ్య, మనోజ్, సైదులు, చారి, రవీందర్‌రెడ్డి, కిరణ్, రణదేవ్, అజీమ్, శ్రీనివాస్, ధన్‌రాజ్, శంకర్, సుజాత పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న యూనియన్ సభ్యులు

## ఆంజనేయస్వామి పడిపూజ

దేవరకొండరూరల్,డిసెంబర్7 : మండలంలోని పెద్దతండాలో నిర్వహిస్తున్న ఆంజనేయస్వామి మహాపడిపూజను శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆర్.నర్సింహ, కిష్టు, వేముల రాజు, కృష్ణ, బాలు, విక్కి పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

## గుడిపల్లి పాఠశాలకు ఎఫ్‌పీటీ సంస్థ సహకారం

పెద్దఅడిశర్లపల్లి, డిసెంబర్ 7 : మండలంలోని గుడిపల్లి జడ్పీఉన్నత పాఠశాలకు ఎఫ్‌పీటీ ప్రైవేట్ ఇండియా సంస్థ సహకారం అందించింది. పాఠశాలలో విద్యార్థులకు ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌తో పాటు నోట్‌బుక్స్, క్రీడా సామగ్రి, పాఠశాల సామగ్రిని అందించారు. ఈసందర్భంగా సంస్థ ప్రతినిధి రఘురాం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు తమ సాయం అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనయ్య, ఉపాధ్యాయులు, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



పాఠశాలకు వాటర్‌ఫిల్టర్ అందిస్తున్న దాతలు